

8లో..

## అమ్మో.. ఎంత కాస్ట్లీ

రూ.21.21 లక్షలతో అలంకరణ


# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 24
పేజీలు : 08 | వెల: రూ.5/-

శనివారం
అక్టోబర్ 05, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


# కబ్జాల అడ్డా.. పరకాల గడ్డ



పరకాల గడ్డ కబ్జాదారులకు అడ్డాగా మారింది. మునినిపాలిటీ పరిధిలో కాదేదీ కబ్జాకు అనర్హం అన్నట్లుగా సాగుతోంది. చెరువులు, కుంటలు, కాలువలే కాదు రహదారులను సైతం కబ్జాకోరులు వదలడం లేదు. ఖాళీ జాగా కనిపిస్తే చాలు రాత్రికి రాత్రే కర్చీఫ్ వేసి అధికారుల అండదండలతో పెద్ద పెద్ద బిల్డింగులు నిర్మిస్తున్నారు. ఎవరైనా కాదు..కూడదు అంటే పోలీస్ కేసులు పెట్టి చుక్కలు చూపిస్తున్నారు. కోర్టుల చుట్టూ సంవత్సరాలు తిరిగేలా చేస్తున్నారు. దీంతో సామాన్యుడి గొంతు మూగబోతోంది. రాష్ట్ర రాజధానిలో అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కు పాదం మోపుతుంటే పరకాల పట్టణంలో మాత్రం విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు పుట్టుకొస్తున్నాయి. దీంతో కాలువలు కుచించుకు పోతున్నాయి. రహదారులు ఇరుకుగా మారి ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. చెరువులు, కుంటలు కనుమరుగవుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం స్పందించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంచే చేను మేసిందన్నట్లుగా అక్రమ నిర్మాణాలను ఆపాల్సిన మునిసిపాలిటీ అధికారులే ఆక్రమణదారులకు అండగా నిలిచి తమవంతు సహాయ సహకారాలు అందించడంతో మూడు కబ్జాలు..ఆరు బిల్డింగులు అన్న చందంగా కబ్జాల పర్వం సాగుతోంది. - వరంగల్ వాయిస్, పరకాల

- కాలువల్లో అక్రమ బిల్డింగులు
- కబ్జా కోరల్లో చెరువులు, కుంటలు
- పెట్రేగిపోతున్న ఆక్రమణ దారులు
- పాలకుల కనుసన్నల్లోనే నిర్మాణాలు
- మామూళ్ల మత్తులో తూలుతున్న అధికార యంత్రాంగం

వివరాలు2లో..

## ఉస్మానియాలో.. బతుకమ్మ సంబురం

విద్యార్థులతో ఆడి, పాడిన మంత్రి సీతక్క



2లో..





8లో..

## వేగవంతంగా కుటుంబ సర్వే

కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## ఘనంగా వెంకటస్వామి జయంతి

నివాళులర్పించిన ప్రముఖులు



8లో..

# కబ్జాల అడ్డ.. పరకాల గడ్డ



- కాలువల్లో అక్రమ బిల్డింగులు
- కబ్జా కోరల్లో చెరువులు, కుంటలు
- పెట్రేగిపోతున్న ఆక్రమణ దారులు
- పాలకుల కనుసన్నల్లోనే నిర్మాణాలు
- మామూళ్ల మత్తులో తూలుతున్న అధికార యంత్రాంగం

**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల పట్టణం అక్రమార్కులకు అడ్డాగా మారింది. కాదేదీ కబ్జాకు అనర్హం అన్నట్లుగా వారి వ్యవహారం సాగుతోంది. చెరువులు, కుంటలు, కాలువలే కాదు ప్రధాన రహదారులను సైతం ఆక్రమించుకొని కట్టడాలు నిర్మిస్తున్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న భవనాలే దర్శనమిస్తున్నాయి. స్థానిక రాజకీయ నాయకులు సైతం అక్రమణలకు అండగా నిలువడంతో కబ్జా దారులు రెచ్చిపోతున్నారు. కాలి స్థలం కనిపిస్తే కర్చీఫ్ వేసేస్తున్నారు. అధికారులను మచ్చిగా చేసుకొని భవనాలను నిర్మిస్తున్నారు. దీంతో నిజమైన స్థల యజమాని లబోదిబో మంటున్నారు. ఇక నాలాలు, చెరువులు, కుంటలు అయితే ఇష్టారీతిగా ఆక్రమణలకు గురవుతున్నాయి.

## డ్రైనేజీ ఆక్రమణ..

పట్టణంలోని మల్లారెడ్డి పల్లె వీధిలోని యూనియన్ బ్యాంక్ వెనుక నుంచి ప్రవహిస్తున్న మురుగు కాలువను రాజకీయ నాయకుల అండతో స్థానిక వ్యాపారి పూర్తిగా ఆక్రమించి కట్టడాలు చేపట్టడంలో ఆ ప్రాంతమంతా చిన్న పాటి వర్షానికే నీరు ప్రవహించే మార్గం లేక జలమయంగా మారుతోంది. నాలా ఆక్రమణపై పలుమార్లు సదర వ్యాపారితో స్థానికులు చర్చించినప్పటికీ ప్రయోజనం చూకూరలేదు. నాలా ఆక్రమణతో దుకాణాల్లోకి వర్షపు నీరు వచ్చి చేరడంతో ఎరువుల వ్యాపారులు చాలావరకు నష్టపోతున్నారు. దీంతో అక్రమ కట్టడం కూల్చివేయాలన్న డిమాండ్ రోజు రోజుకూ పెరుగుతోంది. నాలలో అక్రమంగా కట్టిన కట్టడాలను వెంటనే తొలగించేలా అధికారులు చర్యలు చేపట్టాలని, డ్రైనేజీ పటిష్టతకు పాలకులను, అధికారులను కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కుంటలు, చెరువులు కబ్జా..

పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్న క్రమంలో పట్టణంలో ఆక్రమణల పరంపర కొనసాగుతోంది. ప్రధానంగా హుజూరాబాద్ రోడ్ లో ఉన్న కుంటలు, కాలువలు ఆక్రమణకు గురయ్యాయి. అక్రమంగా కబ్జా చేసుకొని కాలువలపై సైతం నిర్మాణాలు చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారుతూ పార్టీ నాయకులకు పంగనామాలు పెట్టేందుకు సైతం వెనకాడని పరిస్థితి నెలకొంది. పట్టణంలోని మమతా నగర్, శ్రీనివాస కాలనీలో అక్రమార్కులకు, కబ్జాదారులకు కొదువలేకుండా పోయింది.

## సామాన్యులకే నిబంధనలు..

పరకాల మునిసిపాలిటీ పరిధిలో జీ ప్లస్ టు బిల్డింగులకు మాత్రమే అనుమతులు మంజూరు చేయాల్సి ఉంటుంది. కాని ఇక్కడ పెద్ద పెద్ద భవనాలు వెలుస్తున్నాయి. వీటిలో చాలా వాటికి ఎలాంటి అనుమతులు ఉండడలేదు. మునిసిపల్ శాఖ అధికారులు ఎలాంటి అనుమతులు మంజూరు చేయకున్నా రాజకీయ నాయకుల అండదండలతో బిల్డింగుల మాత్రం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. సామాన్యులకు మాత్రం బిల్డింగ్ అనుమతులకోసం సవాలక్ష నిబంధనలు పెట్టే అధికారులు అక్రమ కట్టడాల వైపు కన్నెత్తి కూడా చూడడంలేదు. ఈ విషయం అధికారులకు కనిపించక పోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు కార్యాలయాలను వీడి వీధుల్లో తిరిగితే అక్రమ కట్టడాల లెక్క తేలుతుందంటున్నారు.





## మాకు కావాలి హైడ్రా..

పరకాల పట్టణంలోని చెరువులు, కుంటలు, నాలాలను చెరబడుతున్న అక్రమార్కుల అంతు తేల్చేందుకు హైదరాబాద్ లో అమలు చేస్తున్న మాదిరిగా ఇక్కడ కూడా హైడ్రా తరహా చట్టం అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికే నగరంలోని అనేక చెరువులు, కుంటలు, నాలాలు ఆక్రమణ దారుల చేతుల్లో చిక్కి ప్లాట్లుగా మారాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్వార్థ రాజకీయాల కోసం అక్రమ కట్టడాలకు అండగా నిలుస్తున్న నాయకులకు గుణపాఠం తప్పదని హెచ్చరిస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కుతున్న అధికారులు కటకటాల పాలు కాక తప్పదంటున్నారు. ఇప్పటికే పాలకులు, అధికారులు ఆక్రమణలు, కట్టడాలపై ఉక్కుపాదం మోపాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే చొరువ చూపాలి..

పరకాల పట్టణంలో కబ్జాలపర్వం అరికట్టేందుకు స్థానిక ఎమ్మెల్యే చొరువ చూపాలని స్థానికులు కోరుతున్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టాలంటున్నారు. ప్రతి వీది, ప్రతి వాడ అభివృద్ధిలో దూసుకుపోయేలా ఎమ్మెల్యే తన వంతు కృషి చేయాలంటున్నారు. అదే విధంగా ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు. రేవూరి పాలనలో పట్టణం అభివృద్ధి బాట పట్టేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ఉస్మానియాలో.. బతుకమ్మ సంబురం

## విద్యార్థులతో ఆడి, పాడిన మంత్రి సీతక్క



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీలో అత్యంత ఘనంగా శనివారం నిర్వహించిను బతుకమ్మ మేడుకలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శఆఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినులతో కలిసి మంత్రి సీతక్క ఆడి పాడారు. అనంతరం సీతక్కను ఓయూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో బతుకమ్మ నిర్వహిస్తున్న అందరికీ ఆమె బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకు నిచ్చే అమ్మ బతుకమ్మ అంటూ కొనియాడారు. మన బతుకు చెరువులు మీదే ఆధారపడి ఉందన్నారు. చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని గుర్తు చేశారు. బతుకమ్మ పండుగ అంటేనే చెరువుల పండగ అన్నారు. చెరువులకు ఆడ బిడ్డలంతా ధన్యవాదాలు తెలిపే పండుగే బతుకమ్మ పండుగ అన్నారు. చెరువులే తెలంగాణ ప్రాంతానికి జీవనాధారం అని గుర్తు చేశారు. వర్షాధార పంటలకు తెలంగాణ ప్రసిద్ధి, చెరువులు నిండితేనే పంటలు పండుతాయని మరువరాదన్నారు. బతుకమ్మ పూలకు నీటిని శుద్ధి చేసే గుణం ఉంటుందన్నారు. మహిళల పసుపు కుంకుమలకు గౌరమ్మ ప్రతీక అన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా మన ఆటపాటలే మన అస్తిత్వం అని మరిచిపోవద్దన్నారు. వాటిని భవిష్యత్ తరాలకు అందించే విధంగా తెలంగాణ సంబరాలను జరుపుకోవాలన్నారు. ఓయూ స్టూడెంట్ గా ఇక్కడి సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానంటూ విద్యార్థులకు మంత్రి సీతమ్మ హామీ ఇచ్చారు. ఓయూ సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానన్నారు.

# గాయత్రిమాతగా అమ్మవారు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రులు శనివారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యాహ్నికం అనంతరం దేవాలయ అర్చకులు అమ్మవారిని గాయత్రిమాతగా అలంకరించారు. ఈ రోజు అమ్మవారికి ఉదయం చంద్రఘంటా క్రమంలో పూజలు నిర్వర్తించడం జరిగింది. అనంతరం అర్చకులు సింహవాహన సేవ జరిపారు. సాయంకాలం మహిషమర్ధిని దుర్గా క్రమంలో ఆరాధించి గజవాహన సేవ జరిపారు. రాక్షసులతో యుద్ధం చేస్తున్న సందర్భంలో దిక్కులు పిక్కటిల్లెలా జగన్మాత చేసిన ఘంటానాదానికి అసుర శక్తుల తలలు పగిలి పోయేవి. ఆ ఘంట కదలికలు అర్ధ చంద్రాకారంలో ఉండటం వల్ల ఈమెకు చంద్ర ఘంటా అని పేరు వచ్చింది. చంద్ర ఘంటా క్రమంలోని అమ్మవారిని సేవించడం వలన సాధకుడిని పట్టిపీడిస్తున్న అసుర శక్తులు దూరమైపోతాయి. సాధకుడిలోని దుర్మదములను అణచివేసి జాడ్యాన్ని తొలగించి సాధన సక్రమంగా కొనసాగేలా చేస్తుందని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ఆలయ కార్యనిర్వహణ అధికారి శేషు భారతి తెలిపారు.

# మంత్రి ఉత్తమ్‌ను పరామర్శించిన ఇందిర



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** రాష్ట్ర పౌర సరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర శనివారం పరామర్శించారు. కొండాపూర్ లోని మంత్రి ఇంటికి వెళ్లి పురుషోత్తం రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఉత్తమ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించారు.

# ఘనంగా వెంకటస్వామి జయంతి



**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కార్యాలయంలో అధికారికంగా కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జి, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, డీడబ్ల్యూఓ ఇంచార్జి శిరీష, డీపీఆర్ఓ రఫీక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు.

# కొండా సురేఖను విమర్శిస్తే సహించేది లేదు

## మాజీ ఎంపీటీసీ ఆకుతోట లక్ష్మి



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** మంత్రి కొండా సురేఖను విమర్శిస్తే సహించేది లేదని మాజీ ఎంపీటీసీ ఆకుతోట లక్ష్మి-కుమారస్వామి అన్నారు. మంత్రి కొండా సురేఖ తాను ఇంచార్జి మంత్రిగా ఉన్న సిద్దిపేట జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పాల్గొన్న సమావేశంలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు నూలు పోగు దండ వేయగా దానిని బీఆర్ఎస్ నీతిమాలిన కుక్కలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు తీసుకున్న విధంగా సోషల్ మీడియాలో ట్రోల్ చేశారని మండిపడ్డారు. బీసీ మహిళా మంత్రిని అవమానిస్తున్న తీరును యావత్తు మహిళా లోకం తీవ్రంగా ఖండిస్తుందని మొగుళ్లపల్లి మండలం రంగాపురం మాజీ ఎంపీటీసీ ఆకుతోట లక్ష్మి తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. పేద ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకునే ఒక బీసీ మహిళా మంత్రిపైనే అగ్రవర్ణ కులాలకు చెందిన దోరహంకారులు ఇలాంటి నీచమైన కార్యక్రమాలకు పాల్పడుతూ..కొండా సురేఖమ్మను మానసికంగా వేధించడం నీచమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికైనా కొండా సురేఖకు క్షమాపణలు చెప్పాలని, లేకుంటే బీసీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

# రైతు ప్రభుత్వంలో భరోసా ఏదీ?



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఖరీఫ్ సీజన్ పూర్తయిన రైతుబంధు రాక రైతులు పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యాపారుల వద్ద నుంచి అధిక వడ్డీకి అప్పులు చేయవలసి వస్తుందని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రైతు భరోసా రూ.15,000 ఇస్తానని చెప్పి పది నెలలు అవుతున్న ఇప్పటికి రైతు భరోసా అందక రైతులు భార్య బిడ్డలపై ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి వ్యవసాయం చేస్తున్నారని అన్నారు. మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# మేడారం అటవీ విధ్వంసంపై క్షేత్ర సందర్శన

## వాగ్దేవి కళాశాల విద్యార్థుల స్టడీ టూర్



**వరంగల్ వాయిస్, తాడ్వాయి :** హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల బీఎస్సి ఫైనల్ ఇయర్ విద్యార్థులు వృక్షశాస్త్ర విభాగాధిపతి డా.సుతారి సతీష్ ఆధ్వర్యంలో ఆగస్టు 31న ప్రకృతి వైపరీత్యం-పీడనంలో తేడా, వేగవంతమైన సమాంతర గాలుల వలన మేడారం-తాడ్వాయి రహదారికి ఇరువైపులా 204 హెక్టార్లలో జరిగిన అటవీ విధ్వంసాన్ని సందర్శించి, జరిగిన నష్టాన్ని చూసి తీవ్ర ఆందోళన చెందారు. ఈ సందర్భంగా క్షేత్ర పర్యటన (ఫీల్డ్ ట్రిప్) కు నేతృత్వం వహించిన కెన్ మాన్ అఫ్ తెలంగాణ, పర్యావరణవేత్త డా.సతీష్ మాట్లాడుతూ విధ్వంసం జరిగిన ప్రాంతంలో నేల స్వభావం, ఏఏ మొక్కలు పూర్తిగా వేళ్లతో సహా పడిపోయాయి, మోడాలుగా మారిన మొక్క జాతులు, ఏఏ మొక్కలు నష్టం జరుగకుండా ఉన్నాయి. ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న మొక్కల జాతులు, గుల్మాలు, పొదలు, నష్టం జరగడానికి గల కారణాలను పిల్లలకు ప్రత్యక్షంగా అర్థం చేయించడానికి క్షేత్ర పర్యటనకు తీసుకు రావడం జరిగిందని తెలిపారు. ఇలాంటి విపత్తు సాధారణంగా మనం కనీ, విని ఎరుగమని, అయితే ఎలాంటి జంతువులకు గాని, మనుషులకు గాని నష్టం జరగకపోవడం అదృష్టమని తెలిపారు. అంతేకాక, శాపల్లి, లవ్వాల ప్రాంతంలో కూడా ఇలాంటి విపత్తే జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మొత్తానికి రెండు గంటల వ్యవధిలో ఏటూరునాగారం అభయారణ్యంలో 334 హెక్టార్లలో అటవీ విధ్వంసం జరిగిందని విద్యార్థులకు వివరించారు. వివిధ జాతుల మొక్కలు ఇక్కడ సహజసిద్ధంగా పెరిగే అవకాశం ఉన్న దరిమిలా, విధ్వంసం జరిగిన ప్రాంతంలో ఎలాంటి విదేశీ మొక్కల జాతులను ప్రవేశ పెట్టొద్దని తెలిపారు. విధ్వంసం జరిగిన సమయం నుంచిఉన్నతాధికారులు చేబడుతున్న మొక్కల లెక్కింపు, నెంబర్లు వేయడం క్షేత్ర స్థాయిలో ఆశాజనకంగా ఉందని అన్నారు. పడిపోయిన వృక్షాలు ఎవరు తీసుకెళ్లకుండా ఇంకా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఏ.కవిత, కే.మనీషా, బి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### అధికారులపై చర్యలు తీసుకోవాలి..

ఇదే సమయంలో, మంగపేట మండలం మల్లూరు సెక్షన్ పూరేడుపల్లి గ్రామపంచాయతీ పరిధి 48 కంపార్ట్మెంట్ అటవీ ప్రాంతంలో మూడు వారాల నుంచి సుమారు 50 హెక్టార్లలో భారీవృక్షాలను తొలగిస్తూ పోడు చేస్తున్న వ్యక్తులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని సతీష్ డిమాండ్ చేశారు. పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత బీట్ అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించాలని, మిగతా అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పర్యావరణవేత్త డా.సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కళాకారులకు డప్పులు అందజేత



**వరంగల్ వాయిస్, ఎల్కతుర్తి :** మండల పరిధిలోని సూరారం గ్రామం దళిత కళాకారులకు అమరుడు కామ్రేడ్ భాషబోయిన వీరప్ప మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు భాషబోయిన అశోక్ ఆధ్వర్యంలో సూరారం గ్రామం ఎస్సీ కాలనీ కొత్తవాడలో చర్చి వద్ద దళిత కళాకారులకు డప్పులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్ హాజరయ్యారు. వారి చేతుల మీదుగా వృత్తి కళాకారులకు డప్పులను అందించారు. ఈ సందర్భంగా భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ ఆయన చేతుల మీదుగా వీరప్ప మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డప్పులు అందివ్వడం ఆనందాన్ని కలిగించిందన్నారు. సమాజంలో కళాకారుల పాత్ర మరువలేనిదని తెలంగాణ ఉద్యమాన్ని సైతం ఉవ్వెత్తున పైకి లేపింది డప్పు, గానం మాత్రమేనని అట్లాంటి కళాకారులకు ప్రభుత్వం చేయూతను అందించి ప్రోత్సహించాలన్నారు. అనంతరం భాష బోయిన సంతోష్, ట్రస్టు గౌరవ సలహాదారులు బాషబోయిన సురేష్ లను కళాకారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుక్కల కుమార్, సల్పాల కిరణ్, లెంకలపల్లి సురేష్, భాషబోయిన తిరుపతి, భాషబోయిన శ్రీనివాస్ లతో పాటు కళాకారులు మలుగురి జేమ్స్, మారుపాక సంపత్, ఇసంపెల్లి సందీప్, మొలుగూరి రమేష్, మొలుగూరి భాస్కర్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో పనిచేస్తున్న బీజేపీ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని జయశంకర్ జిల్లా బీజేపీ సభ్యత్వ ప్రభారి జన్నె మొగిలి కోరారు. శాయంపేట మండల కేంద్రంలో శనివారం మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయశంకర్ జిల్లా బీజేపీ సభ్యత్వ ప్రభారి జన్నే మొగిలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొగిలి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్రాంతి లేకుండా దేశ ప్రజల కోసం పనిచేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ దేశాన్ని ఒక అగ్రగామిగా నిలబెట్టడం జరుగుతుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మద్దతుగా ప్రతి ఒక్క భారతీయుడు నిలవాలని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీకి మద్దతుగా 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి సభత్వం పొందాలని, తద్వారా మన దేశాన్ని, ధర్మాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, మోత్కూరు సత్యనారాయణ, కొత్తపెల్లి శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు మేకల సుమన్, భూతం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# శరీర దానంపై అవగాహన అవసరం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని ఉప్పరపల్లి గ్రామవాసి కోన్ రెడ్డి ఆయిల్ రెడ్డి (85) గత నెల 25న మరణించారు. సమాజ హితం కోరి కుటుంబ సభ్యులు భార్య ఉపేంద్ర, కుమారుడు రామ్మోహన్ రెడ్డి సహకారంతో పార్థివ దేహాన్ని వైద్య విద్య నిమిత్తం ప్రభుత్వం మెడికల్ కాలేజ్ నర్సంపేట ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ కు, వారి అనాటమీ సిబ్బందికి అదే రోజు అప్పగించారు. ఈ నేపథ్యంలో శనివారం వారి ఇంటిలో జరిగిన దశదిన కర్మకాండ కార్యక్రమం అనంతరం తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. కొత్తగా నర్సంపేటలో ఏర్పడిన ప్రభుత్వ వైద్య కళాశాలకు దేహ దానం చేసి ,గొప్ప త్యాగం చేసిన కుటుంబ సభ్యులకు శాలువాతో సత్కరించి, ప్రిన్సిపాల్ జారీ చేసిన శరీర దాన సర్టిఫికెట్, అసోసియేషన్ ఇచ్చిన అభినందన పత్రం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. దశదిన కార్యక్రమానికి వచ్చిన బంధుమిత్రులందరికీ నేత్ర, శరీర దానంపై అవగాహన కల్పించారు. మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానం చేసి సమాజానికి తోడ్పడుదాం, మృతదేహాన్ని కాలుస్తే బూడిదవుతుంది, పాతి పెడితే మట్టి అవుతుంది. కాబట్టి, అందరం సామాజిక బాధ్యతగా భావించి నేత్ర, శరీర దానం చేసి జీవితాలను సార్థకం చేసుకుందామని అసోసియేషన్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. వివరాలకు 8790548706, సెల్ నెంబర్ సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, సోదరులు రాఘవరెడ్డి, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, కోడళ్లు, మనవళ్లు, మనవరాళ్లు, అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, రాజమౌళి, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కే శంకర్రావు యాదవ్, ఏ రాజేంద్రప్రసాద్ అడ్వైజర్, మల్లారెడ్డి సలహాదారు, నవీన్ కుమార్ ఎల్ఐసీ ఆఫీసర్ పాల్గొన్నారు.

# 7న నిరసనను జయప్రదం చేయండి

## జిల్లా వామపక్ష పార్టీల పిలుపు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పాలస్తీనా గజాపై ఇజ్రాయిల్ మారణ కాండకు నిరసనగా ఈనెల 7న నిరసన కార్యక్రమాలు జరపాలని రాష్ట్రంలోని 11 వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ పిలుపును అనుసరించి శనివారం సీపీఐ తమ్మెర భవన్ లో వామపక్ష పార్టీల జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ 7న పాలస్తీనాలోని గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్, ప్రభుత్వం మారణకాండ మొదలుపెట్టిందని నేటి వరకు 50 వేల మంది ప్రజలను చంపిందని వారు అన్నారు. మరణించిన వారిలో ఎక్కువమంది మహిళలు, పిల్లలు ఉన్నారన్నారు. సామ్రాజ్య వాద దేశమైన అమెరికా అండదండలతో ఈ మారణకాండ జరుగుతున్నదని, ఇజ్రాయిల్ పౌరులు పాలస్తీనా ప్రజలను హత్యలు, అత్యాచారాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఇజ్రాయిల్ ప్రభుత్వం చేస్తున్న హత్యకాండను ఆపేయాలని అంతర్జాతీయ న్యాయస్థానం కోరినప్పటికీ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ దాడులకు నిరసనగా ఈ నెల 7న నగరంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఉదయం 11గంటలకు జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ ప్రజాసంఘాల నాయకులను కార్యకర్తలను ప్రజలను వారు కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య, ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ రాజును కలిసిన దసరా ఉత్సవ సమితి సభ్యులు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపాల్ నవీన్ రాజును వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి దసరా ఉత్సవాలకు సహకరించాలని కోరారు. వెంటనే నవీన్ రాజు దసరా ఉత్సవాలు కావలసిన పనులకు మంత్రి కొండా సురేఖ మురళీధర్ సహకారం తీసుకుంటూ పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా దసరా ఉత్సవాలకు రూ.25 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. నవీన్ రాజుకు కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దూపం సంపత్ సముద్రాల పరమేశ్వర్ భయ్యా స్వామి, గుల్లపెల్లి రాజకుమార్, గోరంట్ల మనోహర్, చిలువేరు శ్రీనివాస్, గణిపాక సుధాకర్, క్యాతం రంజిత్ కుమార్, చిలువేరు థామస్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీ అంబర్ కిషోర్ ఝాను కలిసిన కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు దూపం సంపత్ ఆధ్వర్యంలో శనివారం వరంగల్ జిల్లా పోలీస్ కమిషనర్ అంబటి కిషోర్ ఝాను కలిసి వినతి పత్రం అందజేశారు. గత 30 సంవత్సరాలుగా కాశిబుగ్గ చిన్నవడ్డేపల్లి చెరువు (పద్మనగర్) వద్ద నిర్వహిస్తున్న దసరా వేడుకలు "రావణాసురవధ"కార్యక్రమానికి ఈ సంవత్సరం కూడా అదే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ సమితి తెలియజేశారు. ఈ రావణాసుర వధ ఉత్సవానికి వరంగల్ శాసనసభ్యులు, మంత్రి కొండా సురేఖ, పార్లమెంటు సభ్యులు కడియం కావ్య తో పాటు నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామి రెడ్డి, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, బండ ప్రకాష్, అనేక మంది ప్రజా ప్రతినిధులతో పాటు ఈ ఉత్సవాలను తిలకించడానికి సుమారు లక్ష మంది ప్రజానీకం హాజరవుతారు. కాబట్టి, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బందిచే తగు బందోబస్తు ఏర్పాటు చేయాలని కమిషనర్ ను ఉత్సవ సమితి కోరింది. కమిషనర్ ను కలిసిన వారిలో ఉత్సవ సమితి కన్వీనర్ భయ్యా స్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, గుల్లపల్లి రాజ్ కుమార్, సిలువేరు శ్రీనివాస్, గోరంటల మనోహర్, సిద్ధోజు శ్రీనివాస్, వేముల నాగరాజు, సిలివేరు థామస్, ఓం ప్రకాష్ కొలారియా, రామా యాదగిరి, క్యాతం రంజిత్, కేతిరి రాజశేఖర్, సిందం చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ

### ప్రిన్సిపాల్ సంపత్ కుమార్




**వరంగల్ వాయిస్, పరకాల :** రంరంగుల పువ్వులతో బతుకమ్మలు పేర్చి, పూలనే దేవతగా పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అని పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె సంపత్ కుమార్ అన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పరకాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి, తంగేడు, బంతి, చామంతి, గునుగు సహా తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి, ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె సంపత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. పండుగలు మనిషికి, మనిషికి మధ్య ఆత్మీయతకు సంబంధించినవని, మన సంస్కృతి, సాంప్రదాయాలను రాబోయే తరాలకు అందించటానికి కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి, వాటి ఔన్నత్యాన్ని, విశిష్టతను తెలుపుతూ, వాటి ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎండీ సర్దార్, అధ్యాపకులు మాధవి, లత, పద్మ, రమాదేవి, తిరుమల, జ్యోతి, భవాని, మైపాల్ రెడ్డి, కృష్ణమోహన్, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రసాద్, వీర్య, చేరాలు, జగన్ నాయక్, రాజు, రవీందర్, సునీల్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కనీస ఏర్పాట్లు మరిచారు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శతబ్దాల చరిత్రకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచినా ఓరుగల్లు నగరం నేడు దేవి నవరాత్రుల సందర్భంగా వేలవేల పోయింది. ఒకప్పుడు సాంస్కృతిక వారధికి చిహ్నంగా ఉండి, కాకతీయుల కాలంలో ఉన్న వైభవాన్ని ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న దేవాదాయ శాఖ మంత్రి నవరాత్రుల సందర్భంగా సరైన ఏర్పాట్లు చేయలేదని వరంగల్ పట్టణంలోని ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ, జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్ మాట్లాడారు. దేశంలో ఎంతో ఘనంగా, వైభవోపేతంగా నిర్వహించే దేవి నవరాత్రులకు సంబంధించి కనీసం గుడిలో విద్యుత్ దీపాల అలంకరణలు, భక్తులకు ఇబ్బంది కాకుండా ఏర్పాట్లు, గుడి అవరణాలు క్లీన్ చేయడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడంలో దేవాదాయ శాఖ మంత్రి విఫలమయ్యారని తెలిపారు. అలాగే తెలంగాణలో ఎంతో ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగను కూడా దృష్టిలో పెట్టుకొని బతుకమ్మను ఆడుకునే ప్రదేశంలో సరైన ఏర్పాట్లు, మహిళలకు రక్షణంగా పోలీస్ బందోబస్తు నిర్వహణపై దృష్టిపెట్టాలని, దేవాదాయ శాఖ మంత్రి త్వరంగా స్పందించాలని వెంకటేష్ డిమాండ్ చేశారు.

## బైరి శ్రీనివాస్ మృతదేహానికి కడియం నివాళి



**వరంగల్ వాయిస్, కాజీపేట :** గ్రేటర్ వరంగల్ 47వ డివిజన్ భవాని నగర్ కాలనీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బైరి శ్రీనివాస్ మరణించడంతో వారి పార్థివదేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంట 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, 47వ డివిజన్ అధ్యక్షుడు అస్గర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైసారపు సిరిల్ లారెన్స్, సిలువేరు విజయ భాస్కర్, రాజ్ కుమార్, పోగుల శ్రీనివాస్, భిక్షపతి, తిరుపతి శ్రీనివాస్, మాతంగి స్వామి, భూషపాక శ్రీనివాస్, వాసు, దార్ల రాజ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్‌లో బతుకమ్మ వేడుకలు



**వరంగల్ వాయస్, ధర్మసాగర్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మసాగర్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మానవులకు సకల జీవరాశులకు ఆశ్రయాన్ని, బతుకును ఇచ్చిన ప్రకృతికి కృతజ్ఞత తెలిపే పండుగ బతుకమ్మ అని అన్నారు. మనకు నీటి వనరులను ఇచ్చిన చెరువులకు, కుంటలకు పూలతో మొక్కును చెల్లించుకునే పండుగ అని అన్నారు. తెలంగాణ ప్రజల అస్తిత్వ సాంస్కృతిక పతాక బతుకమ్మ అని, ప్రకృతిని కాపాడుతూ అది మనలను రక్షిస్తుందనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చిన పండుగ అని వివరించారు. భిన్న రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో విద్యార్థులు, అధ్యాపకులు సాంప్రదాయ పాటలతో నృత్యాలతో సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి మంజుల, అధ్యాపకులు అజమ్, బాబూరావు, రాములు, వెంకట్, గోపాలకృష్ణ, సదానందం, లావణ్య, శివరంజని, గణేష్, రాజేందర్, ముత్తయ్య, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గీసుగొండ మండలం కోనాయమాకులప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి తన సొంత ఖర్చులతో యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల కళాశాలకు అత్యున్నత ప్రాధాన్యతను కల్పిస్తున్నారని, ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు నిలుస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు.

# అర్హులైన పేదలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డులు

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, సంగెం :** మండలంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా, మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జారీ చేస్తున్నదని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పనకు సంబంధించిన పైలెట్ ప్రాజెక్టు సర్వే జరుగుచున్న ప్రక్రియను కుటుంబ సభ్యుల వివరాలు నమోదును శనివారం సంగెం మండలం కృష్ణానగర్ గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. సర్వేలో ప్రతి కుటుంబ సమగ్ర వివరాలకు సంబంధించిన షీట్ ప్రత్యేకంగా ఉండాలని అధికారులకు సూచించారు. అనంతరం ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రాధాన్యతను ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా, మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జారీ చేస్తున్నదన్నారు. వన్ స్టేట్ వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలంతా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, రైతు బీమా, రైతు భరోసా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన వారందరూ ఒకే కార్డు ద్వారా సేవలు పొందడానికి వీలుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం 3 నుంచి 7వరకు పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించడం జరిగిందని, పరకాల నియోజకవర్గం నుంచి కృష్ణానగర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సర్వే సమగ్రంగా ప్రతి ఇంటి నుంచి కచ్చితమైన తప్పులు లేకుండా సమాచారం సేకరించాలని అధికారులను కోరడం జరిగిందన్నారు. కుటుంబంలో సభ్యులు పెరిగినందున ప్రజలంతా కుటుంబ డిజిటల్ కార్డు కోసం వివరాలను నమోదు చేయించుకోవాలని, ఇందులో అవసరమైన మార్పులు చేర్పులు ఎప్పుడైనా చేసుకోవచ్చని అన్నారు. ఒక్క క్లిక్ తో కుటుంబ సమగ్ర సమాచారం ఉండాలన్న ఆలోచనతో ఈ విధానం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిందన్నారు. ఒకసారి కార్డు పొందిన తర్వాత రేషన్ తో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలను ఎక్కడి నుంచైనా పొందడానికి వీలుంటుందని తెలిపారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** నగరంలోని 37వ డివిజన్ తూర్పు కోటలో జరుగపోయే సద్దుల బతుకమ్మ, దసరా వేడుకల ఏర్పాట్ల ను తూర్పు కోట బతుకమ్మ, దసరా ఉత్సవ కమిటీ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు, స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహిళల పెద్ద పండగ సద్దుల బతుకమ్మ ఆడటానికి కావాల్సిన గ్రౌండ్ క్లినింగ్, దసరా ఏర్పాట్లలో భాగంగా అన్ని పార్టీలు, అన్ని కులాలతో కలిపి ఉత్సవ కమిటీ వేసుకున్నామన్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా కావల్సిన ఏర్పాట్లు అన్ని చూసుకుంటామని, ప్రజలందరి సౌకర్యం కోసం కావసిన గ్రౌండ్, లైటింగ్స్, సౌండ్స్, మంచినీటి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అలాగే కోట కింద, గొల్ల గండి రెండు చోట్ల అన్ని బతుకమ్మల్లో ఉత్తమ బతుకమ్మలను సెలక్ట్ చేసి బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. వివిధ కమిటీల ఎన్నిక కల్చరల్ కన్వీనర్ బేడద వీరన్న, గ్రౌండ్ బంగారి శ్రీను, గన్నారపు రమేష్, చుంచు జగదీశ్, కోశాధికారి ఆరసం రాంబాబు, ప్రచార కమిటీ బోలుగోడు సతీష్ లతో పాటు 5గురితో సమన్వయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు కందిమల్ల మహేష్, బెడద వీరన్న, వనపర్తి ధర్మరాజు, బోలుగోడు శ్రీనివాస్, బంగారి శ్రీనివాస్, చుంచు జగదీశ్, గన్నారపు రమేష్, బిల్లా కిషోర్, బోలుగోడు సతీష్, తోర్రి రాజమల్లు, శ్రీధర్ రెడ్డి, పెసరు కుమార్, బేర నరేందర్, బంగారి నవీన్, సుంచు వీరేశం, దేవేందర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కీటక జనిత వ్యాధులను నియంత్రించాలి

## డాక్టర్ అమర్ సింగ్ నాయక్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అదనపు సంచాలకులు మలేరియా ఫైలేరియా డాక్టర్ అమర్ సింగ్ నాయక్ వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లాల వైద్యాధికారులు వరంగల్, హనుమకొండ, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, కీటకజంత వ్యాధుల నియంత్రణ సిబ్బందితో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లాలో డెంగీ కేసులు నమోదవుతున్న దృష్ట్యా డివిజన్ల వారీగా కీటక జనిత వ్యాధుల నియంత్రణ కు చేపడుతున్న చర్యల గురించి వివరాలు తెలుసుకొని చేపట్టాల్సిన నివారణ చర్యల గురించి వివరించారు. అదేవిధంగా జిల్లాలలోని సంబంధిత శాఖలను సమన్వయం చేసుకొని ఆంటీ లార్వా ఆపరేషన్స్ చేపట్టాలన్నారు. డెంగీ కేసు నమోదైన ఇంటి చుట్టుపక్కల 50 ఇండ్లలో పైరిత్రం స్ప్రే చేయాలని, నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలని, సాయంత్రం వేళ ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. వ్యాధి నమోదైన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే నిర్వహించాలని, వ్యాధి లక్షణాలతో ఉన్న వారి నుంచి రక్తనామూనాలను సేకరించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగు సేవలు అందించాలని ఆదేశించారు. ప్రతిరోజు సబ్ సెంటర్ల నుంచి అన్ని మెడికల్ ఇన్ స్టిట్యూషన్స్ నుంచి వ్యాధిగ్రస్తుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ఎవరైనా తమ విధులను నిర్లక్ష్యం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ కె.వెంకటరమణ, డాక్టర్ లలితా దేవి మాట్లాడుతూ ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ దోమలు పుట్టకుండా కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులకు గురికాకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య, ఎంటమాలజీ టీం ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ పద్మశ్రీ , డాక్టర్ మదన్ మోహన్, డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ గోపాలరావు, డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మోహన్ సింగ్, డెమో అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇంచార్జి ఏఎంఓ శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఎంజీఎం ల్యాబ్ సిబ్బంది, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కివి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో గల కివి పబ్లిక్ స్కూల్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మను కొలుస్తూ ఆట పాటల ద్వారా విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక బృందం బతుకమ్మ విశిష్టతను తెలియజేస్తూ ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, డైరెక్టర్ దాసి రజిని, వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, ఇతర అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిశ్రమల అభివృద్ధికి చర్యలు

## కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే

## క్షేత్ర స్థాయిలో అనుమతుల పరిశీలన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పరిశ్రమల అభివృద్ధికి కుడా (కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ) చర్యలు చేపట్టనున్నట్లు కుడా వైస్ చైర్మన్/బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తెలిపారు. శనివారం కుడా పరిధిలోని కొత్త పేట ప్రాంతంలో ఇండస్ట్రియల్ జోన్ లో డెవలప్ మెంట్ కోసం అనుమతుల జారీకి వైస్ చైర్మన్ క్షేత్ర స్థాయిలో పర్యటించి అందుకు గల అవకాశాలను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ అజిత్ రెడ్డి, ఏపీఓ రామా రావు, జేపీఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తవాడలో రావణాసుర వధకు ఏర్పాట్లు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శ్రీ భద్రకాళి సద్దుల బతుకమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో కొత్తవాడ తోట మైదానంలో రావణాసుర వధ కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా శనివారం రావణాసుర ప్రతిమ వద్ద కార్పొరేటర్ బసవరాజు కుమార్ స్వామి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సీరిబోయిన రాజు, ప్రధాన కార్యదర్శి కొక్కుల సతీష్, చిప్ప వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు నీలం రాజ్ కిషోర్, గుల్ల పెల్లి అరుణ్, బొల్లు సతీష్, నంబి మురళి, పపడల రాము, సీరిబోయిన శంకర్, శీను, తదితరులు పాల్గొన్నారు.



# అలాంటివి విభిన్నంగా చేయాలనిపిస్తుంది.

'యానిమల్' సినిమాలో నటించి విశేష క్రేజ్ సొంతం చేసుకున్నారు త్రిప్తి డిమ్రి. తన అందచందాలతో యూత్ ఆడియన్స్‌ను కట్టిపడేశారు. ఇటీవల 'బ్యాడ్ న్యూజ్' అంటూ విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకువచ్చారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో తనకు నటన గురించి ఏం తెలియదన్నారు. చదువులో రాణించలేకపోయాను. దీంతో మోడలింగ్ వైపు రావాలని నిర్ణయించుకున్నా. ఈ విషయం నా తల్లిదండ్రులకు చెబితే వారు అంగీకరించలేదు. అయినా పట్టుదలతో అడుగుపెట్టాను. ఇండస్ట్రీలోకి వచ్చిన తొలినాళ్లలో ఫొటోగ్రఫీ డైరెక్టర్, పాయింట్ ఆఫ్ వ్యూ షాట్ అంటే ఏంటో తెలియదు. అప్పటికి నేను నటనలో కనీసం ఓనమాలు కూడా నేర్చుకోలేదు. విభిన్నంగా ప్రయత్నించాలనుకున్నా. తోటి నటీనటులతో కలిసి ప్రతీ సన్నివేశాన్ని చర్చించేదాన్ని. ఇక్కడికి వచ్చి సరైన నిర్ణయం తీసుకున్నానా అని ఎన్నోసార్లు ఆలోచించాను. 'లైలా మజ్ను' సమయంలో సెట్స్‌లో ప్రతిరోజూ ఏడ్చేదాన్ని. వాళ్లు చెప్పే భాష నాకు అర్థమయ్యేది కాదు. ఇంటికెళ్లి పాత్ర డైలాగులు ప్రాక్టీస్ చేసేదాన్ని' అంటూ కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం త్రిప్తి మూడు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనీస్ బజ్మీ దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. విద్యాబాలన్, మాధురీదీక్షిత్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ ఏడాది దీపావళికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు 'ధడక్ 2' లోనూ త్రిప్తి కనిపించనున్నారు.

# దక్షిణాదిలో హీరోయిన్‌లంటే చిన్నచూపే

## కథానాయిక మాళవికా మోహనన్

దక్షిణాది చిత్రసీమలో హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత నాయికలకు ఇవ్వరని, ఏ విషయంలోనూ పెద్దగా పట్టించుకోరని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది కథానాయిక మాళవికా మోహనన్. ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'యుధ్రా'లో ఈ భామ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సౌత్ సినిమా ఇండస్టీ గురించి మాట్లాడుతూ 'దక్షిణాదిలో హీరో కేంద్రంగానే సినిమాకు సంబంధించిన అన్ని వ్యవహారాలు జరుగుతాయి. కథానాయికలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు. సినిమా సక్సెస్ అయితే ఆ క్రెడిట్ మొత్తం హీరోకే ఆపాదిస్తారు. ఒకవేళ పరాజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్‌ను అన్‌లక్కీ అని, ఆమె వల్లే సినిమా ఫ్లాప్ అయిందని మాట్లాడతారు' అని చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ సొగసరి 'రాజా సాబ్' చిత్రంతో తెలుగు చిత్రసీమకు పరిచయమవుతున్నది. ప్రభాస్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, అభినయానికి ఆస్కారం ఉన్న మంచి పాత్ర ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పింది.



# తెలుగు సినిమా అంతా నా వెనక నిలబడింది: నాగ్

'నేను ఎప్పుడూ కూడా చాలా బలమైన వ్యక్తినని అనుకుంటూ ఉంటాను. ఇక నా కుటుంబ రక్షణ విషయానికి వస్తే, నేనొక సింహాన్ని. అదృష్టవశాత్తూ మొత్తం తెలుగు చలనచిత్ర పరిశ్రమ మాకు అండగా నిలబడేందుకు ముందుకు వచ్చింది. ఇది మా నాన్నగారి గొప్పతనం, ఆశీస్సులుగా భావిస్తున్నాను అంటూ తాజాగా కింగ్ నాగార్జున నుండి ఓ మెసేజ్ వచ్చింది. తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదస్పద కామెంట్స్ ఎంతగా వైరల్ అయ్యాయో తెలిసిందే. కేటీఆర్‌ని టార్గెట్ చేసే క్రమంలో ఆమె అక్కినేని ఫ్యామిలీపై కూడా కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అక్కినేని ఫ్యామిలీ అంతా రెస్పాండ్ అయింది. అక్కినేని ఫ్యామిలీనే కాదు.. మొట్టమొదటిసారి తెలుగు సినిమా ఇండస్టీ కూడా ఒక్క తాటిపైకి వచ్చి కొండా సురేఖ కామెంట్స్‌ని ఖండిరచారు. కొందరైతే ఆమెపై ధ్వజమెత్తారు కూడా. ఈ విషయంపై మంత్రి కొండా సురేఖపై నాగార్జున పరువునష్టం దావా కూడా వేశారు. అయితే.. కింగ్ నాగార్జునకు ఇండస్టీ మొత్తం సపోర్ట్ చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. అయితే ఇదే నాగార్జున గతంలో ఒకసారి తెలుగు సినిమా ఇండస్టీ కష్టాలలో ఉన్నప్పుడు చేసిన కొన్ని కామెంట్స్‌ని నెటిజన్లు బయటికి తీస్తున్నారు. ఏపీకి వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీని ఎన్ని ముప్పుతిప్పలు పెట్టాడో తెలిసిందే. మరీ ముఖ్యంగా సినిమా టికెట్ల ధరల విషయంలో దారుణంగా ప్రవర్తించి, సామాన్యుడికి వినోదం అందాలంటూ నానా యాగీ చేశారు. ఆ టైమ్‌లో నాగార్జున సినిమా విడుదలవుతుండగా.. ఓ రిపోర్టర్‌లో ఈ టికెట్ల ధరలతో మీకు ఇబ్బంది లేదా? అంటే నాకేం ఇబ్బంది లేదు.. నా సినిమాకు ఆ టికెట్ల ధరలు ఓకే అంటూ.. ఇండస్టీ అంతా ఇబ్బంది పడుతున్న సమయంలో నా దారి నాదే అనేలా స్పందించారు. ఇప్పుడదే వీడియోను నెటిజన్లు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. అంతేకాదు,



# స్పై యూనివర్స్‌గా రూపొందుతున్న ఆల్ఫా

యష్‌రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న స్పై యూనివర్స్ మూవీ 'ఆల్ఫా'. ఆదిత్య చోప్రా నిర్మాణ సారథ్యంలో రూపొందుతోన్న ఈ భారీ యాక్షన్ ఎంటర్టైన్‌మెంట్ శివరావెల్ దర్శకుడు. వచ్చే ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న సినిమా విడుదల కానుంది. అలియాభట్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో శార్వారి కీలక పాత్ర పోషిస్తున్నది. అలియా, శార్వారీ ఇందులో సూపర్ ఏజెంట్స్‌గా నటిస్తున్నారని, స్పై యూనివర్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం దర్శకుడు శివ్ రావెల్ ప్రతిభకు అద్దం పడుతుందని మేకర్స్ చెబుతున్నారు. స్టన్నింగ్ విజువల్స్, ఉద్వేగపూరిత సన్నివేశాలు, ఊహించని మలుపులతో అద్భుతంగా 'ఆల్ఫా' ఉంబోతున్నదని మేకర్స్ పేర్కొన్నారు.



# ఘనంగా వెంకటస్వామి జయంతి

## నివాళులర్పించిన ప్రముఖులు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** కలెక్టరేట్ హాలులో శనివారం మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ ఉద్యమ నేత గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి పెద్దపెల్లి నియోజక నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన వ్యక్తి అయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా బడుగు, బహీనవర్గాలకు ఆశా జ్యోతిగా, కార్మిక నాయకుడిగా గొప్ప పేరు సంపాదించుకున్నారన్నారు. వెంకటస్వామి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ఎంతో కృషి చేశారన్నారు. వారి ఆశయ సాధనలో భాగమే తెలంగాణ రాష్ట్ర అవిర్భావం అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని చూసే వరకు తుది శ్వాస విడువనని గొప్పగా చెప్పడంతోపాటు రాష్ట్ర ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసారని గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం వారు స్వర్గస్తులైనారన్నారు. ఎవ్వరూ ఎక్కడ పుట్టారన్నది కాదు.. సమాజానికి వారు ఏమి చేశారన్నదే ముఖ్యం అని, అలాంటి వారు ప్రజల మనసుల్లో సజీవంగా నిలిచిపోతారని అలాంటి వ్యక్తే వెంకటస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, సూపరిండెంట్ మంజుల, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**హనుమకొండలో..**

కేంద్ర మాజీమంత్రి జి.వెంకటస్వామి జయంతి వేడుకలను హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి వెంకటస్వామి చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి పేదల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్, పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**ట్యాంక్ బండ్ వద్ద..**

నిరుపేదల పక్షపతిగా, గుడిసెవాసుల గుండెల్లో ఆరాధ్య దైవంగా నిలిచిన మహనీయుడు, కాకాగా అందరిచేత ముద్దుగా పిలిపించుకున్న జి.వెంకటస్వామి మనందరికీ స్ఫూర్తి ప్రధాత అని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క నివాళులర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో కాకా చిత్రపటానికి పూల మాల వేసి ఆయన సేవలను కొనియాడారు. పేదల జీవితాల్లో వెలుగు నింపిన వ్యక్తి కాకా అని అన్నారు. గుడిసెలు అనే పేరుకు సార్థకత కల్పించి పేద వాళ్ళకు ఇళ్ల స్థలాల వచ్చేలా కృషి చేసిన మహోన్నత వ్యక్తి ఆయన అన్నారు. కాంగ్రెస్ హైకమాండ్ సోనియాగాంధీ దగ్గర తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతను వివరించడంతోపాటు ప్రత్యేక తెలంగాణ కోసం అవిరళ కృషి చేశారన్నారు. ని వివరించారు

**శాసణమండలి కార్యాలయంలో..**

రాజకీయలకన్నా సమాజశ్రేయస్సుకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చిన ఉన్నత భావాలు కలిగిన మహమనిషి, కేంద్ర మాజీ మంత్రివర్యులు స్వర్గీయ గడ్డం వెంకట స్వామి (కాకా) జయంతి సందర్భంగా తెలంగాణ శాసణమండలి కార్యాలయంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలసి పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో



శాసనమండలి ఉప సభాపతి డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, కోదండరాం, ఎమ్మెల్యేలు నాగరాజు, గడ్డం వివేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వేగవంతంగా కుటుంబ సర్వే

**వరంగల్ వాయిస్, దుగ్గొండి :** వరంగల్ జిల్లా దుగ్గొండి మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కుటుంభ సర్వేను శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. వేగవంతంగా కుటుంబ సర్వేను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ డిజిటల్ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి ఆమె పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి తాసిల్దార్ రవిచంద్ర రెడ్డితోపాటు ఎంపీడీవో లెక్కల అరుంధతి, ఎంపీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మో..ఎంత కాస్ట్లీ

## రూ.21.21 లక్షలతో అలంకరణ

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. స్వదేశీ, విదేశీ కరెన్సీ నోట్లతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అమ్మవారిని 21 లక్షల 21 వేల 21 వందల 21 రూపాయల విదేశీ, స్వదేశీ కరెన్సీ నోట్లతో ప్రత్యేక అలంకరణ చేశారు. మైసూరు నుంచి 1 లక్ష, 5వేలు, 500,350,20,10 రూపాయల కాయిన్స్ తో చేసిన అమ్మవారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రతి ఏడాది కొంత మొత్తాన్ని పెంచుతూ కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ లలితా పారాయణం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి రవి, మోహన్ రావు, రంగన్న, మంజు, వాణి, తదితర భక్తురాలు పాల్గొన్నారు.





## శ్రీ చైతన్య పాఠశాల సీజ్

### తాళం వేసిన ఎంఈఓ




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేపట్టిన ఆందోళనతో హనుమకొండ జిల్లాలో నక్కలగుట్ట పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలను ఎంఈఓ శనివారం సీజ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న హనుమకొండ జిల్లా కన్వీనర్ సుజిత్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజుల్లో పాఠశాల నడుపుతున్న శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యం విద్యార్థులను మానసికంగా ఇబ్బందుల గురిచేస్తోందని ఆరోపించారు. అదేవిధంగా ఎలాంటి అనుమతులు లేకున్నా తల్లిదండ్రుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ కార్పొరేట్ దందాను నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు హనుమకొండ డీఈఓను కోరినట్లు వెల్లడించారు. స్పందించిన డీఈఓ వెంటనే ఎంఈఓని పాఠశాలకు పంపించి తనిఖీ చేయడంతోపాటు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు వెల్లడించారు. పాఠశాల ప్రిన్సిపల్ గదికి, ప్రధాన గేటుకు తాళం వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో

## గౌరవ సభ్యులకు నమస్తే..

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి కొద్దిరోజులుగా జరుగుతున్న ప్రచారాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. నేను జర్నలిస్టుల పక్షపాతిని. మీరంతా నన్ను క్లబ్ అధ్యక్షుడిగా గెలిపించిన జ్ఞాపకం మరువలేనిది. మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా. కొత్త సొసైటీల ఏర్పాటుతో జర్నలిస్ట్ సమూహాల్లో జరుగుతున్న ఆందోళన నన్ను బాధించింది. రెండు జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలకు తోడుగా రెండింటిలో లేని సభ్యుల కోసం సిక్స్ మెన్ కమిటీ ఏర్పడింది. అప్పటి ప్రభుత్వం, నేతల సూచనలతో సభ్యుల స్క్రీనింగ్, స్థలాల పరిశీలన జరిగింది. సిక్స్ మెన్ కమిటీ ఒత్తిడితో మడిపల్లి వద్ద 13 ఎకరాల స్థలం కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా వచ్చాయి. ప్రభుత్వం మారిన నేపథ్యంలో హౌసింగ్ ప్రక్రియ మళ్లీ మొదలైంది. సొసైటీలకు మాత్రమే ఇస్తారనే ప్రచారంతో చాలామంది



ఆందోళనల్లో ఉన్నారు. కొందరు కొత్తగా సొసైటీలు పెట్టారు. నాకు వీటితో సంబంధం లేదు. నేను ఏ సొసైటీలో సభ్యుడిని కాదు. సొసైటీలతో పాటుగా సిక్స్ మెన్ కమిటీ స్క్రీన్ చేసిన సభ్యులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నది నా డిమాండ్. వాటి సాధనలో నావంతు పాత్ర పోషిస్తా. సభ్యుల్లో ఎలాంటి కన్ఫ్యూజన్ అవసరం లేదు. కొత్త ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి విధివిధానాలను ఖరారు చేసే ఆలోచన చేస్తున్నట్లు మనకున్న సమాచారం. సొసైటీలకు, సిక్స్ మెన్ కమిటీ జాబితాలోని సభ్యులకు ఇళ్ల స్థలాలు సాధించడమే అంతిమ లక్ష్యం.

**కృతజ్ఞతలతో.. మీ .. వేముల నాగరాజు,**
**అధ్యక్షులు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్**

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com